epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : శనివారం - డిసెంబర్ 02- 2023 - పేజీలు - 3




## రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రత పెంపు

### -అదనపు బలగాలు మోహరింపు..

**టీ మీడియా, డిసెంబర్ 1, హైదరాబాద్** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే ఎగ్జిట్ పోల్స్ తెరపైకి వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా అని చాలా ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాదులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రత పెంచారు. గతంలో కంటే అధిక సంఖ్యలో పోలీసులను రేవంత్ ఇంటి వద్ద మోహరించారు. పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, అంచనాలు అనుకూలంగా ఉండడంతో కాంగ్రెస్ నేతలు రేవంత్ ఇంటికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ సీఎం అభ్యర్థి అనే ప్రచారం కూడా ఉండడంతో, ఆయన నివాసానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధా రంగా భద్ర త పెంచా రు..

# ఉత్కంఠ రేపుతున్న ఎగ్జిట్ పోల్స్..

## తెలంగాణలోనూ క్యాంపు రాజకీయాలు..?




**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** తెలంగాణలో పోలింగ్ ముగిసింది.. 70 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.. ఇక మిగిలింది ఓట్ల లెక్కింపే.. దీంతో ఆయా పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్.. కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపు ఎవరిది..? ఓటింగ్ అనుకూలంగా మారుతుందా..? వ్యతిరేకత ప్రభావం ఎంత..? ఎక్కడ ప్లస్.. ఎక్కడ మైనస్.. ఇలా అన్ని చోట్ల జరిగిన ఓటింగ్ సరళిపై అంచనాలు వేస్తూ తలామునకలవుతున్నారు.. ఎగ్జిట్ పోల్స్ గురించి కూడా ఆరా తీస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ పల్స్ ఎంత ప్రభావితం చేస్తాయి.. ఏ అంచనాలు నిజమవుతాయంటూ బేరిజు వేస్తున్నారు.. అంతేకాకుండా.. గెలుపు, తమదంటే తమదంటు ప్రధాన పార్టీలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నాయి. అధికారంలోకి వచ్చేది తామేనంటూ ఎవరి ధీమా వారు వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణలో మళ్లీ కేసీఆరే సీఎం, బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతోందని మంత్రి కేటీఆర్ అంటే, తొమ్మిదో తారీఖున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందంటూ రేవంత్‌రెడ్డి ధీమాగా చెబుతున్నారు. ఇక, బీజేపీ కూడా తాము కీరోల్ పోషించబోతున్నట్టు చెబుతోంది.ఎవరి లెక్కలు వారివి.. ఎవరి అంచనాలు వారివి.. ఇలా ఇంతకాలం పేలిన మాటల తూటాలు.. ఇప్పుడు సైలెంట్ అయి నిశితంగా గమనిస్తున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్న తరుణంలో అటు అంచనాలు, ఇటు ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠ నడుమ.. తెలంగాణలో కౌన్ బనేగా సీఎం అంటూ జోరుగా బెట్టింగ్ లు కూడా జరుగుతున్నాయి. అందరి చూపు గెలుపు ఎవరన్నది.. అనే దానిపైనే ఉంది.. ఈ క్రమంలో మళ్లీ క్యాంప్ రాజకీయాలు తెరపైకి వస్తాయని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య టఫ్ ఫైట్ ఉందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్న నేపథ్యంలో.. ఎవరికి వారు మళ్లీ క్యాంప్ రాజకీయాలు చేసే అవకాశముందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే.. విమానాలు, హోటళ్లు బుక్ అయ్యాయని.. అభ్యర్థులకు అలర్ట్ కూడా వెళ్లినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ క్యాంపు వ్యవహారాలను చూసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.దక్షిణాది రాష్ట్రాలకు క్యాంప్ రాజకీయాలు కొత్తేం కాదు.. పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో కొన్నేళ్లుగా సర్వ సాధారణగా మారాయి. మొన్నటికి మొన్న బీజేపీ-కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలను క్యాంపులకు తరలించారు. ఈ క్యాంపు రాజకీయం సీఎం అభ్యర్థిని ప్రకటించేంత వరకు ఇదే ఉత్కంఠ కొనసాగింది. గతంలోనూ వైస్రాయ్ హోటల్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో క్యాంప్ పాలిటిక్స్‌కి వేదికయ్యింది. ఎగ్జిట్ పోల్స్ సరళిని చూసిన తర్వాత ఇలాంటి తరహా రాజకీయమే తెలంగాణలో జరుగుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే జరిగితే.. తెలంగాణ రాజకీయం బెంగళూరుకు మారుతుందా..? లేక ఎటువైపుకు షిఫ్ట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. సో.. మొత్తంగా ఇప్పుడు 119 నియోజక వర్గాల నేతల భవితవ్యంలో ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. ఆదివారం నాటికి ఎవరి జాతకం ఏంటన్నది తేలిపోనుంది..? మరి తెలంగాణ ఓటర్లు ఏదో ఒక పార్టీకి స్పష్టమైన తీర్పిస్తారా.. లేదా చాలా ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినట్టు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వకుండా హంగ్ వైపుకు దారి తీసే పరిస్థితులు కల్పిస్తారా అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తి కల్గిస్తున్న అంశం.

## తెలంగాణలో మళ్లీ అధికారంపై

# కేసీఆర్ ధీమా



**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** తెలంగాణలో మళ్లీ అధికారంపై సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. హ్యాట్రిక్ కొడతామని ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం భరోసా ఇచ్చారట. ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ని దాదాపు 25మంది నేతలు కలిశారు. పోలింగ్ సరళి, గెలుపు అవకాశాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలను కేసీఆర్ కొట్టిపారేసినట్లు సమాచారం. ఆగంకావద్దు.. పరేషాన్ అవ్వొద్దు అంటూ కేసీఆర్ నేతలకు సూచించారట. రెండు రోజులు నిమ్మలంగా ఉండండి.. ఎగ్జాక్ట్ పోల్స్ కళ్లముందు ఉంటాయని సీఎం వ్యాఖ్యానించారట. ఇక మూడో తేదిన సంబరాలు చేసుకుందామని నాయకులకు కేసీఆర్ చెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ప్రగతిభవన్ నుంచి వెళ్తూ విక్టరీ సింబల్ చూపించారు పలువురు బీఆర్ఎస్ నేతలు.మరోవైపు చాలాకాలం తర్వాత నిన్న రాత్రి మంచిగా నిద్రపోయానన్నారు..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు అతిశయోక్తిగా ఉన్నాయన్న కేటీఆర్.. కౌంటింగ్‌లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఇప్పటివరకు అందిన వివరాల మేరకు రాష్ట్రంలో 70.79% పోలింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓట్ ఫ్రం హోమ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని చెప్పారు. ప్రస్తుతం ఉన్న వివరాల మేరకు రాష్ట్రంలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.03%, అత్యల్పంగా హైదరాబాద్‌లో 46.56% పోలింగ్ నమోదైందని వికాస్‌రాజ్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో 14 చోట్ల కౌంటింగ్ జరుగుతుందని.. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ ఓట్ల కౌంటింగ్.. ఎనిమిదిన్నర నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

# ఛలో విశాఖ..

## ముహూర్తం ఖరారయినట్లే

### -సీఎం గృహ ప్రవేశం ఎప్పుడంటే..



**టీ మీడియా, డిసెంబర్ 1, అమరావతి:** సీఎం రాక కోసం విశాఖ నగరం సిద్ధం అనే వార్తలు ఎప్పటికప్పుడు కొత్తగానే వినిపిస్తున్నాయి. మిషన్ విశాఖ ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడింది. విజయదశమికి ఖచ్చితంగా వచ్చుడే అంటూ సీఎం పేషీ నుంచి స్పష్టమైన ప్రకటన కూడా వచ్చింది. ముఖ్యమంత్రి కూడా సమాయత్తత ప్రకటించారు. కానీ.. తగిన రీతిలో ఏర్పాట్లు పూర్తి కాకపోవడంతో దశమి ముహూర్తం కూడా వాయిదా పడింది. విశాఖలో సీఎం క్యాంపాఫీసు నిర్మాణం అనే ప్రక్రియ కోసం ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటై.. యుద్ధప్రాతిపదికన యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఉత్తరాంధ్ర సమతుల్య అభివృద్ధి కోసం తరచూ విశాఖలో ముఖ్యమంత్రి పర్యటన ఉండవచ్చని, ఆయనతో పాటు మంత్రులు, సీనియర్ అధికారులు వైజాగ్ తీరంలో బస చేయాల్సి ఉంటుందని.. ఆ దిశగా కమిటీ కసరత్తు చేస్తోందని తాడేపల్లి నుంచి వార్తలొచ్చాయి.ఇటీవల అక్టోబర్1న మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు సమయంలో ముఖ్యమంత్రి కూడా ఛలో విశాఖపై క్లారిటీ ఇచ్చారు. విశాఖ టైప్2 సిటీ కనుక.. జరగాల్సినంతగా అభివృద్ధి జరగడం లేదని, తాను విశాఖకు వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని చెప్పారు సీఎం జగన్. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో విశాఖ క్యాంప్ ఆఫీసు గృహప్రవేశం వాయిదా పడుతూ వచ్చింది. ఇటు.. టూరిజం భవనాల మీద వివాదం మొదలైంది. రుషికొండ మీదభవనాలు నిర్మిస్తోంది టూరిజం శాఖ. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ%ొా% సీఎం నివాసం కోసం ఐదు ప్రాంతాల్ని సిఫార్సు చేసింది. భద్రతాపరంగా, నివాస యోగ్యత కలిగిన ప్రాంతంగా రుషికొండ అన్నిటికంటే బెటరని సూచించింది. టూరిజం శాఖక్కూడా ఈ మేరకు లేఖ రాసింది. సూత్రప్రాయంగా అంగీకారం లభించింది.. జీవో రిలీజ్ కావడం ఒక్కటే మిగిలింది.అటు.. సీఎం క్యాంపాఫీసు నిర్మాణ పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఇంటీరియర్ వర్క్ ముగిసి%ొా% రెడీమేడ్ ఫర్నిచర్ బిగించడాన్ని వర్కవుట్ చేస్తున్నారు. ఒక్కసారి డేట్ ఫిక్స్ అయితే సీఎం నివాసం సంపూర్ణం అవుతుందంటోంది నిర్మాణ సంస్థ. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 8 లేదా 9న సీఎం గృహప్రవేశం చేస్తారని వార్తలు గుప్పుమన్నాయి. రేపోమాపో అధికారిక ప్రకటన వచ్చినా ఆశ్చర్యం లేదని టాక్ వినిపిస్తోంది.

# నాగార్జున సాగర్ డ్యామ్ వివాదం

## ఏపీ ప్రభుత్వానికి కృష్ణ రివర్ బోర్డు కీలక ఆదేశాలు



**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** నాగార్జున సాగర్ ప్రాజెక్టు రైట్(కుడి) కెనాల్ కి తక్షణమే నీటి విడుదలను ఆపేయాలని కృష్ణ రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇరువర్గాల మధ్య వివాదాన్ని తెరదించాలని కోరింది. సాగునీరు కావాలని ఏపీ తమను కోరలేదంది. నాగార్జున సాగర్ నుండి ఏపీకి 15 టీఎంసీల నీటి విడుదలకు ఒప్పందం జరిగింది. నవంబర్ 30 వరకు అడగకుండా ఎలా నీటిని విడుదల చేస్తారని కేఆర్ఎం బీ ప్రశ్నించింది.మూడు దశల్లో నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. అక్టోబర్ 10 నుండి 20 వరకు 5 టీఎంసీలు, జనవరి 8 నుండి 18 వరకు 5 టీఎంసీలు, ఏప్రిల్ 8 నుండి 24 వరకు 5 టీఎంసీలు వాడుకునే విధంగా ఒప్పందం చేసుకున్నాయి ఇరు రాష్ట్రాలు. కాగా, అక్టోబర్ కోసం అడిగిన 5 టీఎంసీల్లో ఇప్పటికే 5.01 టీఎంసీలు విడుదల చేసినట్లు బోర్డు పేర్కొంది. ఇక వచ్చే ఏడాది జనవరి, ఏప్రిల్ లో నీటిని విడుదల చేయాల్సి ఉందని బోర్డు తెలిపింది.ఏపీ, తెలంగాణ పోలీసులు మోహరించడంతో నాగార్జున సాగర్ డ్యామ్ పై హైటెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. సాగర్ వివాదంపై కేంద్రం ఆరా తీసింది. తెలంగాణవైపు పోలీసు బలగాలు పెంచుకుంటోంది తెలంగాణ ప్రభుత్వం. మరోవైపు తాజా వివాదంతో ఇరిగేషన్ అధికారులతో ఇరు రాష్ట్రాల సీఎస్ లు సమావేశం అయ్యే అవకాశం ఉంది.ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న నాగార్జున సాగర్ డ్యామ్ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని కేంద్ర అధికారులను, కృష్ణ రివర్ బోర్డు మేనేజ్ మెంట్ అధికారులను తెలంగాణ ఆఫీసర్స్ కోరుతున్నారు. దీనిపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది.



## 4న కేసీఆర్ అధ్యక్షతన


# కేబినెట్ భేటీ..

### -సీఎంవో ప్రకటన

**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** డిసెంబర్ 4న కేబినెట్ సమావేశం జరగనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన.. మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించనున్నట్లు సీఎంవో తెలిపింది. దీన్ని బట్టి విజయంపై సీఎం కేసీఆర్ ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నట్లు అర్థమవుతుంది. నవంబర్ 30న అసెంబ్లీ పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

## పుల్వామాలో ఎన్‌కౌంటర్..

# ముష్కరుడు హతం




**టీ మీడియా, డిసెంబర్ 1, శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ ముష్కరుడు హతమయ్యాడు. ఉగ్రవాదులు ఉన్నారనే నిఘావర్గాల సమాచారం మేరకు గురువారం రాత్రి పుల్వామా జిల్లా అరిహాల్‌లోని న్యూ కాలనీలో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఓ టెర్రరిస్టు హతమయ్యాడని కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో ఆయుధం, యుద్ధ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతుడిని గుర్తించాల్సి ఉన్నదని, అతడు ఏ ఉగ్రసంస్థకు పనిచేస్తున్నాడనే విషయం తెలియాల్సి ఉందన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నదని వెల్లడించారు.

### సమాచారం కోసం

మంత్రి నిరంజన్ రెడ్డి గారు, ఓటర్లు కు ధన్యవాదములు తెలిపిన వార్త లో పొరపాటు న వేరే వార్త కలిసింది. పొర పాటుకు చింతిస్తన్న ము. మరోసారి ఇటువంటి పొరపాటు జరుగకుండా చూడగలం

ఇట్లు
ఎడిటర్
టి మీడియా (డిజిటల్)

# అమెరికాలో తెలుగు విద్యార్థుల రాక్షసానందం



**టీ మీడియా, డిసెంబర్ 1,మిస్సోరి:** అగ్రరాజ్యం అమెరికాలో ఏపీకి చెందిన ముగ్గురు వ్యక్తులు చేసిన కిరాతకాలు వెలుగులోకి వచ్చాయి. 20 ఏళ్ల విద్యార్థిని బంధించి, తీవ్రంగా హింసిస్తూ వీరు రాక్షసానందం పొందారు. దాదాపు 7 నెలల పాటు వారి రాక్షస క్రీడ కొనసాగింది. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే%ొా% 20 ఏళ్ల యువకుడిపై సత్తారు వెంకటేశ్ రెడ్డి, నిఖిల్, శ్రవణ్ లు తమ పైశాచికత్వాన్ని ప్రదర్శించారు. ఓ రెస్టారెంట్ లో బాధిత యువకుడు మరో వ్యక్తికి ఎంతో బాధగా కనిపించాడు. దీంతో, ఆ వ్యక్తి బాధిత యువకుడిని కలిసి ఏదైనా సమస్య ఉంటే తనకు ఫోన్ చేయమని ఫోన్ నెంబర్ ఇచ్చాడు. దీంతో, ఈ ముగ్గురు తనను టార్చర్ చేస్తున్న విధానాన్ని వాట్సాప్ ద్వారా అతనికి తెలియజేశాడు. ఈ దారుణం గురించి తెలుసుకున్న ఆయన చలించిపోయి పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే ఆ ముగ్గురు ఉంటున్న నివాసానికి పోలీసులు వెళ్లారు. అయితే పోలీసులు లోపలకు వచ్చేందుకు ఆ ముగ్గురు నిరాకరించారు. పోలీసులు వచ్చిన విషయాన్ని గ్రహించిన బాధితుడు%ొా% వెంటనే వారి వద్దకు వచ్చి తన బాధలను చెప్పుకున్నాడు. తనను రక్షించాలని కోరాడు. అనంతరం ముగ్గురుని పోలీసులు అరెస్ట్ చేశారు. మానవ అక్రమ రవాణా, హింసించడం తదితర సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. తనను ప్రతిరోజు పీవీసీ పైపులు, ఇనుప రాడ్లు, విద్యుత్ వైర్లతో చావబాదేవారని బాధితుడు చెప్పాడు. తాను బాధతో విలవిల్లాడుతుంటే రాక్షసానందం పొందేవారని తెలిపాడు. వాళ్ల దెబ్బలకు నుదుటి నుంచి పాదాల వరకు గాయాలయ్యాయని%ొా% పక్కటెముకలతో పాటు పలు చోట్ల ఎముకలు కూడా విరిగాయని కంటతడి పెట్టుకున్నాడు. ఇంట్లో పని మొత్తం తనతో చేయించేవారని, వెంకటేశ్ రెడ్డి ప్రతి రోజు 2 గంటల సేపు మసాజ్ చేయించుకునేవాడని చెప్పాడు. చెప్పిన పనులు చేయకపోతే మరింత హింసించేవారని తెలిపాడు. రోజుకు కేవలం 3 గంటలు మాత్రమే పడుకునేందుకు అనుమతించేవారని చెప్పాడు. వీళ్ల హింస కారణంగా అమెరికాకు వచ్చిన తర్వాత 7 నెలల్లో తాను ఏకంగా 30 కిలోల బరువు తగ్గానని వాపోయాడు. తీవ్రంగా నీరసించిపోయిన బాధితుడికి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# జగనన్నకు చెబుదాం




**-ప్రజా సమస్యలు పరిష్కారంలో విఫలం**

**-సిపిఎం రాష్ట్ర నేత రమాదేవి**


**టీ మీడియా, డిసెంబర్ 1,బాపట్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం వృధా కార్యక్రమమని రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జగనన్నకు శబ్దం కార్యక్రమంలో ప్రజలు పెట్టుకున్న అర్జీలు ఆన్ లైన్లో నమోదు చేసి ప్రజల సమస్య పరిష్కారం కాకుండానే సమస్య పరిష్కారం అయినట్టు మెసేజ్ లు రావడం దారుణమన్నారు. అన్యాక్రాంతమైన పేదల భూముల సమస్యలు, పెన్షన్లపై దృష్టి పెట్టలేదు. ప్రజలు వ్యయ ప్రయాసలకు గురికావడం, అధికారుల సమయం వృధా తప్ప సమస్యలు పరిష్కారమైన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వృత్తిదారులు, మహిళల పెన్షన్ కుదించిన వాటిని వెంటనే పునరుద్ధరణ చేయాలని అన్నారు. బాపట్ల జిల్లాలో అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో నీరు లేక మండలంలో పంటలు ఎండిపోయాయి. ఆయా మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కు రావలసిన నీటి వాటా పై ముఖ్యమంత్రి చొరవ చూపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద రెండు రాష్ట్రాల పోలీసులు మధ్య జరుగుతున్న ఘర్షణ వాతావరణం తగ్గించాలని కోరారు. రాష్ట్రంలో కరెంట్ స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపివేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. వైసిపి, టిడిపి పార్టీలు బిజెపిని వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మణిలాల్, వినోద్, బాబురావు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ పాల్గొన్నారు.



## కరవు మండలాలకు సాయం అందించండి..

**–గవర్నర్ కు పీసీసీ అధ్యక్షుడు గిడుగు వినతి**

టీ మీడియా, డిసెంబర్ 1, అమరావతి:రాష్ట్రంలోని కరవు స్థితిగతులను గవర్నర్ కు గిడుగు రుద్రరాజు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ%ొ% రాష్ట్రవ్యాప్తంగా 685 మండలాలకు 103 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 450మండలాలు కరువుతోటి అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంతో కుమ్మకై 103 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని ఆరోపించారు. కరువు కారణంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. తీసుకున్న రుణాలు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు.అప్పుల భారిన పడి ఆత్మహత్యలు చేసుకున్న వారికి రూ.25 లక్షల నష్ట పరిహారం అందించాలన్నారు. ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వలసలను నివారించే విధంగా ఉపాది హామీ పనులు చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన డిమాండ్లుగా వీటిని వివరిస్తూ గవర్నర్ కు రిప్రజంటేషన్ ఇచ్చామని గిడుగు రుద్రరాజు తెలిపారు.



## ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం

**– ఎనిమిది మంది మృతి**

టీ మీడియా, డిసెంబర్ 1,ఒడిశా : ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ట్రక్కును వేగంగా దూసుకొచ్చిన వ్యాన్ ఢీకొన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. కెందుజార్‌లో శుక్రవారం ఉదయం 5 గంటలకు 20వ నంబర్ జాతీయ రహదారి బలిజోడి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గంజాం జిల్లాకు చెందిన రెండు కుటుంబ సభ్యులు వ్యాన్ లో తారిణి దేవి ఆలయ దర్శనానికి బయలుదేరారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన ఆగివున్న ట్రక్కును వ్యాన్ వేగంగా ఢీ కొట్టడంతో అక్కడిక్కడే 8మంది మృతి చెందారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. గాయపడిన 12 మందిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని కటక్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని కెందుజార్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చేర్చారు. మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. వ్యాన్ డ్రైవర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.



## విజయవాడలో చంద్రబాబుకు ఘనస్వాగతం

టీ మీడియా, డిసెంబర్ 1,విజయవాడ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు గన్నవరం విమానాశ్రయం నుంచి అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. తిరుపతి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు టిడిపి ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని పలువురు సీనియర్ నేతలు, ఉమ్మడి కఅష్ణా జిల్లా తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరిన చంద్రబాబును పార్టీ శ్రేణులు భారీ ర్యాలీతో అనుసరించారు.గన్నవరం విమానాశ్రయం, జాతీయ రహదారి పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించారు. పోలీసులు ర్యాలీకి అనుమతి లేదంటూ టిడిపి శ్రేణుల్ని నిలువరించే ప్రయత్నం చేశారు. పోలీసుల ఆటంకాలను లెక్కచేయకుండా యువత చంద్రబాబు వెంట కదిలారు. యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టింది. నియోజకవర్గం మొత్తం భారీగా పూల వర్షంతో చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో కాసేపట్లో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో చంద్రబాబు పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించనున్నారు.

# శ్రీవారి సేవలో చంద్ర బాబు దంపతులు

**టి మీడియా, డిసెంబర్ 1, తిరుమల :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం దర్శనం చేసుకున్నారు. ఆయన వెంట భార్య నారా భువనేశ్వరి ఉన్నారు. చంద్రబాబు దంపతులకు రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం పలికారు. అంతకుముందు టీటీడీ అధికారులు చంద్రబాబుకు స్వాగతం పలికారు. దర్శనానికి ఏర్పాట్లు చేశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలిపిరి వద్ద దాడి జరిగినప్పుడు శ్రీవారే కాపాడారని చంద్రబాబు అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "త్వరలోనే నా కార్యాచరణ ప్రకటిస్తాను. ప్రజలకు సేవ చేసే శక్తి, సామర్థ్యాలు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నాను. కష్టం వచ్చినప్పుడు స్వామివారిని మొక్కుకున్నాను. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించాను. ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉండాలి. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలి" అని కోరుకున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. మాజీ మంత్రి అమర్నాథరెడ్డి, పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు చంద్రబాబు వెంట ఉన్నారు.



# తెలంగాణలో 70.74 శాతం పోలింగ్ నమోదు

**-సీఈఓ వికాస్ రాజ్**

**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** తెలంగాణలో 70.74శాతం పోలింగ్ నమోదు అయ్యిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని తెలిపారు. శుక్రవారం (డిసెంబర్ 1,2023) ఆయన మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో పోలింగ్ శాతంపై వివరాలు వెల్లడించారు. లక్షా 80వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని అలాగే హైదరాబాద్ లో అత్యంత తక్కువగా 46.68 శాతంగా పోలింగ్ నమోదు అయ్యిందని తెలిపారు. ప్రతీ నియోజక వర్గానికి తిరిగి పరిస్థితిని పోలింగ్ శాతం వంటి విషయాలను తెలుసుకోవటానికి ఇబ్బంది ఉంటుందని అందుకే అందరిని హైదరాబాద్ కు పిలిపించి వివరాలు తెలుసుకున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 26లక్షల ఓట్లు ఉన్నాయని..వీటిలో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. పోలింగ్ ప్రారంభమయ్యాక పలు ప్రాంతాల్లో ఈవీఎంల సమస్యలు ఏర్పడ్డాయని దీంతో ల మార్పిడి చేసామని తెలిపారు. దేవరకద్రలో 10మంది ఓటర్లే ఉన్నా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. లను ఆయా పార్టీ ఏజెంట్ల మధ్యనే స్ట్రాంగ్ రూమ్ కి తరలించామని వెల్లడించారు. కౌంటింగ్ కు అన్ని చర్యలు తీసుకుంటున్నామని..కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలతో భద్రత ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదైందని కొన్ని ప్రాంతాల్లో తక్కువగా అయ్యిందన్నారు. లెక్కింపు జరిగిన కూడా మళ్ళీ రెండు సార్లు లు లెక్కిస్తారని తెలిపారు. ఈసీఐ నిబంధనల ప్రకారం కౌంటింగ్ జరుగుతుందన్నారు. అలాగే ప్రతీ రౌండ్ కు సమయం పడుతుందన్నారు.ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని..8.30 నిమిషాల నుంచి ల లెక్కింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఉంటాయని అదే హైదరాబాద్ లో 14 ఉన్నాయన్నారు. ప్రతి టేబుల్ వద్దా ఐదుగురు ఉంటారని పక్కా భద్రతతో కౌంటింగ్ కు సిద్ధమవుతున్నామని వెల్లడించారు.



# శీతాకాల సమావేశాలకు సిద్ధమైన కేంద్రం..

**-కీలక బిల్లులను ప్రవేశపెట్టే యోచనలో మోదీ సర్కార్..**

**టి మీడియా, డిసెంబర్ 1, ఢిల్లీ :**దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిశంబర్ 3వ తేది ఆదివారం విడుదల కానున్నాయి. అయితే ఈ సమయంలోనే కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ నాలుగు నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రేపు అఖిలపక్ష భేటీకి కేంద్రం పిలుపునిచ్చింది. ఈసారి జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఐదు రాష్ట్రాల ఎన్నికల హెూరా హెూరీ సమావేశాల తరువాత జరగనున్న పార్లమెంట్ సమావేశాలు కావడంతో ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణపై రేపు అఖిలపక్ష భేటీకి కేంద్రం పిలుపునిచ్చింది. సమావేశానికి రావాలంటూ పార్టీలను ఆహ్వానించింది. ఈ సెషన్‌లో పలు కీలక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనుకుంటోంది మోదీ సర్కార్. ప్రస్తుతం 37 బిల్లులు పెండింగ్‌లో ఉండగా.. కొత్తగా మరో 7 బిల్లులను ప్రవేశపెట్టబోతోంది.టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు వేయాలన్న సిఫార్సును కూడా సభలో ప్రవేశపెట్టనుంది. అలాగే, భారతీయ శిక్షా స్మృతి, నేర శిక్షా స్మృతి, సాక్ష్యాధారాల చట్టాల స్థానంలో కొత్త బిల్లులను సభ ముందుంచనుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామక బిల్లునూ ప్రవేశపెట్టే అవకాశముంది. ఈసారి శీతాకాల సమావేశాలు వాడివేడిగా జరుగుతాయని చెప్పాలి. దీనిపై ప్రతిపక్షాలు ఏవిధంగా స్పందిస్తాయో కూడా వేచి చూడాలి. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను స్వాగతిస్తుందా.. లేక తిరస్కరిస్తుందా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ కూటమికి ఉన్న మెజార్టీతో ఏ బిల్లులనైనా ఆమోదం చేసుకునే సత్తా బీజేపీకి ఉంది. అయితే కేవలం చర్చ చేసేందుకు కాంగ్రెస్ బిల్లులను అడ్డుకుంటే అడ్డుకోవచ్చు.



# కౌంటింగ్ ఏజెంట్లు అందరూ సంయమానం పాటించాలి

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 1, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఈనెల 3వ తేదీన నిర్వహించే ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున వెళ్లే ఏజెంట్లు అందరూ సంయమానంతో మెలగాలని ఎక్కడ కూడా అసహనానికి గురికాకుండా కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు ఉండాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి సూచించారు.



శుక్రవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీరంగాపూర్–పెబ్బేర్ పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, గోపాల్పేట, రేవల్లి, వనపర్తి మండలం, వనపర్తి పట్టణంకు చెందిన ముఖ్య నాయకులతో కార్యకర్తలతో ఆయన సమావేశమై ఎన్నికల సరళి గురించి చర్చించారు.ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. తనకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి కార్యకర్తను తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎవ్వరు కూడా ఎక్కడ అధైర్య పడవద్దని ఆయన భరోసా కల్పించారు. 3వ తేదీన కౌంటింగ్ కు వెళ్లే ప్రతి ఏజెంట్ ఎంతో సమయమానంతో మెలగాలని ఎక్కడ ఎవరు కూడా అసహనానికి గురి కాకూడదని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు ముఖ్య కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.5 కోట్ల విలువైన విద్యుత్ గాలి మర విరాళం..

**-800 కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి**



**టీ మీడియా, డిసెంబర్ 1,తిరుమల :**లో విద్యుత్ అవసరాల కోసం టీటీడీకి రూ.5 కోట్ల విలువైన గాలిమర విరాళంగా ఇచ్చింది. ముంబైకి చెందిన ఒక కంపెనీ. విష్ విండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ టీటీడీకి రూ.5 కోట్ల విలువైన 800 కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమరను విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుమల జిఎన్‌సి ప్రాంతంలో గాలి మర ఏర్పాట్లను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఏపీ ఎస్‌ఇబి నుండి అనుమతులు వచ్చిన తరువాత టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నారు.ఈ విద్యుత్ గాలిమర ద్వారా ఏడాదికి 18 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీని వలన ప్రతి ఏడాది టీటీడీకి రూ.కోటి వరకు ఆదా అవుతుంది. ఇప్పటికే టీటీడీ అవసరాలకు 15 ఏళ్ల క్రితమే ఇదే కంపెనీ 1.03 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు గాలి మర్లను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణ బాధ్యతను ఈ కంపెనీనే చూసుకుంటోంది. ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న 0.8 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమర నిర్వహణను కూడా ఇదే కంపెనీ చేపట్టనుంది.

## చెరువులో పడి బాలుడు మృతి

**టి మీడియా, డిసెంబర్ 1, మందమర్రి :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి అందుగుల పేట గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. 13 సంవత్సరాల నవనందుల ప్రణీత్ అందుగుల పేట గ్రామ పంచాయతీ ఎర్ర చెరువులో పడి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. గ్రామ వాసుల కథనం ప్రకారం గురువారం అందుగులపేట గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు చేపల వేటకు వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో బాలుడు నీట మునిగి చనిపోయాడని తెలుస్తుంది. కాగా మా అబ్బాయిని తోటి పిల్లలే హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. మిగతా విషయాలు తెలియాల్సి ఉంది.



## మహానందిలో ఎలుగుబంటి సంచారం

**- భయాందోళనలో గ్రామస్తులు, భక్తులు**

**- అటవీ శాఖ అధికారులు స్పందించరా.?**

**టీ మీడియా, డిసెంబర్ 1, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతంలో గత కొంతకాలంగా ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం గాజులపల్లె టోల్గేట్ సమీపంలోని అరటి తోటలో సంచరిస్తున్న ఎలుగుబంటి చూసిన అక్కడి స్థానికులు కేకలు, ఈలలు వేయడంతో సమీపంలోని అడివి ప్రాంతంలోకి వెళ్లిపోయినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.గత కొంత కాలంగా మహానందిలో ఎలుగుబంటి సంచారం చేస్తుందని, ఎవరికి ఏ ప్రాణ హాని జరగక ముందే అటవీ శాఖ అధికారులు స్పందించాలన్నారు. ఎలుగుబంటి సంచారంతో గ్రామస్తులు, భక్తులు భయాందోళనలకు గురి అవుతున్నామని,అటవీశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎలుగుబంటిని బంధించి, తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ చేస్తున్న వాలంటీర్లు

**టీ మీడియా, డిసెంబర్ 1, మహానంది:** మహానంది మండల వ్యాప్తంగా వైఎస్సార్ భరోసా పెన్షన్ కానుకను వేకువజామున నుంచే గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే గడపగడపకు పింఛన్ పంపిణీ కార్యక్రమం మొదలైంది. లబ్ధిదారులు పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా, వలంటీర్లు ఇంటి వద్దకు చేరుకుని పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.



## అమల్లోకి కొత్త ఎక్సైజ్ పాలసీ

**- టెండర్లు దక్కించుకున్నోళ్లకు రెండేండ్లు చాన్స్**

**- నవంబర్ లో 2,200 కోట్ల మద్యంఅమ్మకాలు**

**టి మీడియా, డిసెంబర్ 1, హైద్రాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా 2,620 వైన్ షాపుల లైసెన్సు గడువు నవంబర్ 30వతేదీతోముగిసింది.ముందస్తుగా ఆగస్టు నెలలో నిర్వహించిన టెండర్లలో వైన్ షాపుల లైసెన్స్ లు దక్కించుకున్నవారు డిసెంబర్ 1 నుంచి రెండేండ్ల పాటు మద్యం దుకాణాలను నిర్వహించనున్నారు. వైన్ షాపుల టెండర్లకు ఆగస్ట్ లో నోటిఫికేషన్ ఇవ్వగా.. 2,620 వైన్స్ లకు 1,31,490 అప్లికేషన్లు వచ్చాయి. సర్కార్కు దరఖాస్తుల ద్వారానే రూ.2,629 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక నవంబర్‌లో దాదాపు రూ.2,200 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. నెలాఖరులోగా పాత స్టాక్‌ను క్లియర్ చేశారు. ఒక్క నెలలోనే 21.69 లక్షల లిక్కర్ కేసులు, 30.44 లక్షల కేస్ల బీర్లు సేల్ అయ్యాయి. ఎన్నికల వేళ జనాలు బీర్లను విపరీతంగా తాగారు. జనాలు, ప్రచారానికి వెళ్లిన కార్యకర్తలు, లీడర్లు ఎవరు కూడా ఛీప్ లిక్కర్ పై ఇంట్రెస్ట్ చూపలేదని తెలుస్తోంది. మద్యం ప్రియులు మినిమం బ్రాండ్ నే మెయింటైన్ చేసినట్లు చర్చ జరుగుతోంది. ఆయా రాజకీయ పార్టీల దావతుల్లో రాయల్ స్టాగ్, బ్లెండర్స్ ప్రైడ్ వంటి బ్రాండ్స్ వైపే ఎక్కువగా మొగ్గు చూపారు. దీంతో ఛీప్ లిక్కర్ తక్కువగా అమ్ముడుపోయినట్లుగా ఆ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.



## ఫిషింగ్ బోట్‌లో అగ్నిప్రమాదం..

**- రంగంలోకి కోస్టు గార్డ్ సిబ్బంది**

**టీ మీడియా, డిసెంబర్ 1, కాకినాడ :** కాకినాడ జిల్లా బైరవపాలెం సముద్రం మధ్య లో ఫిషింగ్ బోట్ అగ్నిప్రమాదానికి గురైంది. ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని తెలుస్తోంది. ప్రమాద సమయంలో బోటులో 10 మంది మత్స్యకారులు ఉన్నారు. ప్రమాద విషయాన్ని తెలుసుకొని కోస్టు గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగారు. మత్స్యకారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10 గంటల ప్రాంతంలో బోటు ప్రమాదం జరిగింది. బోటు ఇంజిన్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా బోటు ముందు భాగంలో అగ్నికీలలు వ్యాపించాయి. మంటలను గుర్తించిన మత్స్యకారులు వాటిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. బోటు ముందు భాగంలో అగ్నికీలలు పూర్తిగా వ్యాపించాయి. వెనుకభాగం అంతా పూర్తిగా పొగలు వ్యాపించాయి. ఈ అగ్నికీలలు ఒక్కసారిగా వ్యాపించడంతో ఈత వచ్చిన కొందరు మత్స్యకారులు సముద్రంలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. సముద్ర తీరానికి కొద్దిదూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవటం, కోస్టుగార్డ్ సిబ్బంది ప్రమాదం జరిగిన బోటుకు అత్యంత సమీపంలో ఉండటంతో వెంటనే కోస్ట్ గార్డు సిబ్బంది అప్రమత్తమై బోటు దగ్గరకు చేరుకున్నారు. బోటులో ఉన్నవారిని సురక్షితంగా రక్షించారు.




## కర్ణాటకలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**టీ మీడియా, డిసెంబర్ 1, బెంగళూరు :** కర్ణాటక రాజధాని బెంగళూరులో 15కి పైగా పాఠశాలలకు శుక్రవారం ఉదయం బెదిరింపు ఈమెయిల్స్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఆయా పాఠశాలల్లో బాంబులు పెట్టినట్లు ఆగంతకులు మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సహా పాఠశాల సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం ఉదయం బసవేశ్వర్ నగర్‌లోని నేపెల్, విద్యాశిల్పతో సహా ఏడు పాఠశాలలకు ముందుగా బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే నగరంలోని పలు పాఠశాలలకు అదే తరహా బెదిరింపులు వచ్చాయి. బెదిరింపులకు గురైన పాఠశాలల్లో ఒకటి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి ఎదురుగా ఉండటం గమనార్హం. దీంతో రంగంలోకి దిగిన బెంగళూరు పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలోని విద్యార్థులు, సిబ్బందిని అక్కడి నుంచి ఖాళీ చేయించారు. బాంబ్ స్క్వాడ్ సాయంతో తనిఖీలు చేపట్టారు. అయితే, ఇప్పటి వరకూ ఎలాంటి అనుమానిత వస్తువూ ఆయా పాఠశాలల్లో లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బెదిరింపు మెయిల్ ఆధారంగా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, గతేడాది కూడా బెంగళూరు నగరంలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయితే ఆ తర్వాత అవన్నీ బూటకమని తేలింది. ఇప్పుడు అదేతరహా బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది.




## వరవరరావు హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతిం

**టీ మీడియా, డిసెంబర్ 1,న్యూఢిల్లీ :** సామాజిక కార్యకర్త వరవరరావు సర్జరీ నిమిత్తం హైదరాబాద్ వెళ్లేందుకు ముంబయి కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు జడ్జి రాజేష్ కతారియా ఆదేశాలు జారీ చేశారు. ఎడమ కన్నుకి సర్జరీ కోసం డిసెంబర్ 5 -11 తేదీల మధ్య హైదరాబాద్ వెళ్లవచ్చని, తన ప్రయాణ వివరాలను డిసెంబర్ 4న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కి రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్‌లో ఆయన నివసించే ప్రాంతం, కాంటాక్ట్ నెంబర్‌లను కూడా ఇవ్వాలని కోర్టు తెలిపింది.ఎల్గర్ పరిషద్– మావోయిస్ట్ లింక్ కేసులో సామాజిక కార్యకర్త వరవరరావు సహా పలువురిని 2018లో ఎన్ఐఏ అక్రమంగా అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.



## సి ఓ పి 33 సమ్మిట్‌ను భారత్‌లో నిర్వహించండి..

### -ప్రపంచ నేతలకు ప్రధాని మోదీ సూచన..



**టి మీడియా, డిసెంబర్ 1, ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో పర్యటిస్తున్నారు. దుబాయ్‌లోసి ఓ పి 28 వరల్డ్ క్లైమేట్ యాక్షన్ సమ్మిట్ శుక్రవారం ప్రారంభమైంది. సి ఓ పి 28 క్లైమేట్ సమ్మిట్ ప్రారంభ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 2028లో సి ఓ పి 33ని భారతదేశంలో నిర్వహించాలని ప్రతిపాదించారు. క్లైమేట్ చేంజ్ ప్రక్రియ కోసం ఐక్యరాజ్య సమితి ఫ్రేమ్‌వర్క్‌కు భారతదేశం కట్టుబడి ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు. అందుకే, ఈ వేదిక నుంచి 2028లో భారతదేశంలో సి ఓ పి33 సమ్మిట్‌ను నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నట్లు మోదీ తెలిపారు. %జఉూ%28గా సూచించే ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ ప్రస్తుతం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 వరకు జరుగుతోంది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులకు సంబంధించిన సమస్యలను చర్చించే సమ్మిట్ సెరిమోనియల్ ఓపెనింగ్‌లో ప్రధాని నరేంద్ర మోడీకి అవకాశమిచ్చారు. ఈ రోజు, ఈ ఫోరమ్ నుంచి వాతావరణ అనుకూల, క్రియాశీల, సానుకూల చొరవను ప్రకటిస్తున్నాను .. గ్రీన్ పవర్ చొరవ కోసం అంతా కృషిచేయాలని.. వాతావరణ మార్పులకు నాంది పలకలాంటూ ప్రధాని మోదీ ప్రపంచ నాయకులకు పిలుపునిచ్చారు. 2030 వరకు ఉద్గారాల తీవ్రతను 45 శాతానికి తగ్గించడమే భారతదేశ లక్ష్యమని, అలాగే శిలాజాయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు మోదీ వివరించారు. 2070 నాటికి తమ లక్ష్యం సున్నా అని.. ఆ దిశగా ముందుకు వెళ్తామని మోదీ పేర్కొన్నారు.

## రైతులు రబీలో వేసిన పంటలకు పంట నమోదు చేసుకోవాలి

### - మండల వ్యవసాయ శాఖ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 1, మహానంది:** రైతులు రబీలో వేసిన పంటలకు రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రబీలో వేసిన పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభం అయిందని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఈ ఎండా కారులో రైతులు వేసిన ప్రతి పంటను పొలమం దగ్గరకు వెళ్లి, ఎటువంటి తప్పులు లేకుండా ఈ పంట ఆప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రైతు తాను వేసిన పంట వివరాలను సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ శాఖ సిబ్బందిని కలిసి పంట నమోదు చేయించుకోవాలని, రైతులు తమ పంటను ఆన్లైన్లో నమోదు చేసుకోవడం వల్ల, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగినప్పుడు పెట్టుబడి రాయితీ పొందడానికి అర్హులు అవుతారని, అలాగే పంట బీమా పొందడానికి, రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడానికి, రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ వర్తించడానికి,తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి పంట నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ నమోదులో సహకరించాలని కోరారు.అనంతరం రైతులతో సమావేశమై ఈ రబీలో తెలుగు గంగ కాలువకు నీళ్లు వచ్చే అవకాశం లేదని, రైతు సోదరులు ఎటువంటి పరిస్థితులలో వరి నార్లు వేసుకోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి అమ్మవార్ల పల్లకి సేవ



**టీ మీడియా, డిసెంబర్ 1, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ గంగా, కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల విగ్రహా ఉత్సవమూర్తులకు వేదపండితులు పూజలు నిర్వహించి, అనంతరం పల్లకిపై ఆలయంలోని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకిసేవను నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

